# ఈరోజు తెలంగాణ

ప్రజల ఆయుధం..



**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 02 సంచిక :104 శుక్రవారం 02-5-2025


## రోల్ మోడల్ కాదు మీది రాంగ్ మోడల్

- తెలంగాణ, కర్నాటకలో జరిగింది
- నామమాత్రపు కులగణనే మండల్‌కమిషన్ సిఫార్సులను పక్కనపెట్టింది మీరు కాదా?
- సామాజికన్యాయం దిశగానే మా నిర్ణయం
- ఒత్తిడితో తీసుకున్నది కాదు
- బిసిల్లో మేం మైనారిటీలను చేర్చం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన రోల్ మోడల్ కాదని, రాంగ్ మోడల్ అని కేంద్ర మంత్రి గంగాపురం కి షన్ రెడ్డి అన్నారు. ఎడ్లబండి కింద వెళ్లే కుక్క తానే బరువు మోస్తున్నట్లుగా భావిస్తుంటుందని, ఇప్పు డు కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉందని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో వాగ్దానాలు త ప్ప వాస్తవాలు ఏమీ లేవని

మిగతా 2లో

## అవి కాంగ్రెస్ ఐటీ సెల్ వికృత చేష్టలు : హరీష్ రావు



**హైదరాబాద్:** కాంగ్రెస్ ఐటీ సెల్ కు, కాంగ్రెస్ పార్టీ నేతలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓ పత్రికా క్లిప్‌లో హరీష్ రావు బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోవడం, కొత్త పార్టీ పెట్టడం, బీజేపీలో చేరడం ఏదో ఒకటి జరగడం తథ్యం అని వార్తను రాసి..దానిని కాంగ్రెస్ ఐటీ సెల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీనిని కాంగ్రెస్ నేతలు షేర్ చేసూ. హరీశ్ రావుకు ట్యాగ్ చేశారు. కాగా కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రచారంపై స్పందించిన హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఆ పార్టీ ఐటీ సెల్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయర ఎక్స్ ద్వారా స్పందిస్తూ'

మిగతా 2లో

## ఇక్కడున్నది మోడీ సర్కార్.. వేటాడి తీరుతాం



2లో

- పహల్గాం పాత్రధారులను, కుట్రదారులను వదిలిపెట్టేదిలేదు
- 26 మందిని చంపడంద్వారా గెలిచామనుకోకండి
- అంతకు మించిన శిక్షకుగురికాక తప్పదు
- ఉగ్రవాదాన్ని నిర్మూలించాలన్నదే మాసంకల్పం
- హోంమంత్రి అమిత్ షా తీవ్ర హెచ్చరికలు

- సమ్మె ఆలోచన వీడండి చర్చలకు వస్తే చేయగలిగింది చేస్తాం
- పదేళ్లు ఆర్థిక ఉగ్రవాదం జరిగింది కెసిఆర్ కపట
- నాటక సూత్రధారి.. నమ్మొద్దు మేడే వేడుకల్లో సిఎం వ్యాఖ్యలు
- రాష్ట్రానికి వచ్చే ఆదాయ లెక్కలన్నీ మీ ముందే ఉంచుతాం..
- కపట నాటక సూత్రధారి కెసిఆర్..

## ఆర్‌టిసి కార్మికులు పంతానికి

# పోవద్దు



**హైదరాబాద్ :** ఆర్టీసి కార్మికులు పంతాలకు, పట్టింపులకు వెళ్లొద్దని, సమ్మె ఆలోచన వీడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశా రు. తాము అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలతో ఇప్పుడిప్పుడే ఆర్టీసి లాభాల బాటలో పయనిస్తోందని ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయ ప్రేరేపితంతో కడుపు మంటతో, అసూయతో విషపు మాటలు నమ్మి కార్మికులు సమ్మె బాట పడితే మొత్తం ఆర్టీసి సంస్థనే దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించాలని, తాము చేయగలిగింది చేస్తామని ఆయన హామినిచ్చారు. రవీంద్ర భారతిలో జరుగుతున్న మేడే వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

2



## ఉద్యోగం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికే

# ఎదగాలి

- యువతకు చంద్రబాబు పిలుపు
- వారిని కోటీశ్వరులను చేయాలనుకున్నాం
- ఇంకా పరిశ్రమలు వస్తాయ్

**నెల్లూరు :** ఏపీలో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు .నెల్లూరు జిల్లాలో నారంపేట పార్కు వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయన్నారు. 50 ఎంఎస్ఎంఈ పార్కులను ఇక్కడి నుంచే ప్రారంభించామని.. మండలానికో ఎంఎస్ఎంఈ పార్కు తీసుకురావాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ఈరోజు ప్రారంభించారు. వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు. 14 ఎఫ్ఎఫ్‌సీలు, 25 ఎంఎస్ఎంఈ పార్కులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఏపీలో అసంఘటిత కార్మికులు అధికంగా ఉన్నారని అందులోనూ వ్యవసాయం మీద అత్యధికంగా ఆధారపడ్డారన్నారు. ఇప్పుడే భవన నిర్మాణ కార్మికుల బాధలు చూశానని మిట్టమధ్యాహ్నం వేళ కాలే ఇనుప కమ్మిలతో పనిచేస్తున్నారని.. వారందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అని చెప్పుకొచ్చారు. టీడీపీ సింబల్‌లో పేదలకు గుర్తుగా ఇళ్లు, రైతులకు గుర్తుగా నాగలి, కార్మికులకు గుర్తుగా చక్రం ఉంటుందని.. ఆ చక్రం దేశంలోని ఏ పార్టీ సింబల్‌లో ఉండదన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక దోపిడీ చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇసుక ఉచితం చేశామని భవన నిర్మాణ కార్మికుల పనుల కోసం భవన అనుమతులు తేలికగా పొందే వీలు కల్పించామన్నారు. నారంపేట ఎంఎస్ఎంఈ పార్కులో నేరుగా పరిశ్రమ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. షెడ్లు, కరెంటు అందుబాటులో ఉంటాయని. కామన్,


మిగతా 2లో

## మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి కెటిఆర్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్ లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్య వక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్ ను ఆహ్వానించింది. భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు అనే థీమ్ తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో

మిగతా 2లో



2లో

## పాలమూరు ప్రాజెక్టులన్నీ

# మార్చికల్లా పూర్తి

- అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటాం - గత ప్రభుత్వ నిర్లక్షం వల్లే పనులు ముందుకు సాగలేదు - నిపుణుల సూచనల మేరకే ఎస్ఎల్‌బిసిలో సహాయక చర్యలు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి క్షేత్రస్థాయిలో వివిధ ప్రాజెక్టుల పనుల పరిశీలన

## ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరం

### - పవన్ కల్యాణ్

- ప్రమాద బీమా పరిహారం రూ.2 లక్షలకు పెంపు
- ఉపాధి శ్రామికులుగా పిలవాలి
- సీఎం చంద్రబాబు విజన్‌తో ముందుకు



**అమరావతి:** మంగళగిరి – ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా ఇవాళ(గురువారం) మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి

మిగతా 2లో

# రోల్ మోడల్ కాదు మీది రాంగ్ మోడల్

అన్నారు. బీసీలకు న్యా యం చేకూర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించి న కాంగ్రెస్ పార్టీ కులగణన ఊసే ఎత్తలేదని, ఇ ప్పుడు దానిపై రాజకీయ లబ్ధి పొందాలని చూడ టం విడ్డూరంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో సమగ్ర కులగణన జరగలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. బీసీలకు మే లు చేస్తుందన్న మండల్ కమిషన్ సిఫార్సులను సై తం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో పక్కన పెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీల ప్ర యోజనాలను విస్మరించింది, ముస్లింలకు అధిక ప్రా ధాన్యత ఇస్తూ వస్తోందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం కాంగ్రెస్‌లా ముస్లింలను బీసీల జాబితా లో చేర్చి, బీసీల గణాంకాలను తప్పుగా చూపించే ప్రయత్నం చేయదని ఆయన స్పష్టం చేశారు. కేం ద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ ఇచ్చిన లేఖకు క ట్టుబడి కులగణనపై తాము నిర్ణయం తీసుకున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతే కాని కాం గ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు భయపడి తా ము ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. గతంలో జనగణన చేసేటప్పుడు కులగణన చేస్తామని హోం మంత్రి అమిత్ షా చెప్పారని ఆయన గుర్తు చేశారు. దేశానికి, సమాజానికి మేలు చేసే నిర్ణయాలను తీసుకునే దమ్ము తమకు ఉందని చెప్పారు. అంతకానీ ఎవరికో భయపడి నిర్ణయాలు తీసుకునే స్థితిలో తాము లేమన్నారు. ఇది సానుకూలమైన మార్పుకు నాందిగా ఆయన అభివర్ణించారు. చరిత్ర పుటల్లో నిలిచిపోయే నిర్ణయాన్ని ప్రధాని మోదీ తీసుకున్నారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై విపక్షాలు రాజకీయ నాటకాలకు తెర లేపాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను బీసీల్లో చేర్చే కుట్ర చేసిందని ఆరోపించారు.

**బీసీల పట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు :**

బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్‌లో భాగంగా 10 రిజర్వేషన్లు దక్కని వారికి కూడా రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు, ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకు వచ్చామని గుర్తు చేశారు. కులగణనకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని, మొదటి జనగణనలో కులగణన చేశారన్నారు. బీసీల కంటే ముస్లింలే వెనకబడి ఉన్నారని, వారిని ఆదుకోవాలని మాట్లాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ మాజీ నేత రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. బీసీలను పక్కన పెట్టి ముస్లింలకు రిజర్వేషన్లు కాంగ్రెస్ కల్పించిందన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కులగణనకు వ్యతిరేకం :**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ కులగణనను వ్యతిరేకిస్తూనే ఉందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. రాష్ట్రపతి బరిలో నిలిచిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని గుర్తు చేశారు. అలాగే దేశంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఎస్సీ వర్గీకరణకు మోదీ ప్రభుత్వం పరిష్కారం చూపించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం చరిత్రాత్మకమైనదని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కులగణనను వ్యతిరేకిస్తూనే ఉందని పలు ఉదాహరణలు చెప్పారు.అవసరం లేకున్నా ముస్లింలను బీసీల్లో చేర్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర కేబినెట్ లో చర్చించి కులగణనపై ఎన్డీయే ప్రభుత్వం ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నామని, కానీ రాహుల్ గాంధీ మాత్రం కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తన ఘనతగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భారత దేశానికి ఉపయోగపడే ఎంతటి నిర్ణయాన్ని అయిన దేశం కోసం, దేశ ప్రజల కోసం మాత్రమే తీసుకుంటామని తేల్చి చెప్పారు. త్వరలో బీజేపీ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణనలో ఎట్టి పరిస్థితుల్లో రాజ్యాంగానికి విరుద్ధంగా మత ప్రాతిపదికన ఏ వర్గాన్ని బీసీల్లో చేర్చబోమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జన, కులగణనపై ఆ పార్టీ నేతకు ఏకాభిప్రాయం లేదని, ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలు ఎన్నికలు, తాత్కాలిక లాభం కోసమే తీసుకుంటుందని, దీనికి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలే సాక్ష్యం అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఆర్‌టిసి కార్మికులు పంతానికి పోవద్దు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ మీది అని, గత ప్రభుత్వం హయాంలో ఆర్టీసి కా ర్మికులు సమ్మె చేస్తే బిఆర్ఎస్ పార్టీ 50 మంది కా ర్మికులను పొట్టనపెట్టుకుందని సిఎం రేవంత్ ఆ రోపించారు. కానీ, మీతో మాట్లాడలేదన్నారు. ఏ కార్మిక సంఘాల నాయకులకైనా నా విజ్ఞప్తి ఒక్కటేనని రాష్ట్రానికి వచ్చే ఆదాయ లెక్కలన్నీ మీ ముందే ఉంచుతానని, ఏ పథకం ఆపాలో ఏ పథకం ఆపకూడదో మీరే చెప్పాలని ఆయన సూచించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని కార్మిక సోదరులందరూ సహకరించాలన్నారు. ఇక, ఒక సంవత్సరం అయితే కుదురుకుం టామని తెలిపారు. కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ విధానమన్నారు. రాష్ట్ర సాధనలో అన్ని వర్గాల కార్మికులు భాగస్వాములయ్యారని, ఉద్యమంలో సింగరేణి, ఆర్టీసి, వి ద్యుత్ కార్మికల పాత్ర మరువలేనిదని సిఎం రే వంత్ పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమమే తమ ప్ర భుత్వ విధానమని సిఎం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక సింగరేణి, ఆర్టీసిలో కారుణ్య ని యామకాలను సులభతరం చేశామన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కార్మికులందరూ సహకరించా ల న్నారు. గత ప్రభుత్వం అంఘటిత కార్మికులను ప ట్టించుకోలేదని ఆయన విమర్శించారు. చనిపోయి న కార్మికుల పట్ల కనీసం మానవత్వంతో వ్యవహారించలేదని ఆయన ధ్వజమెత్తారు. సింగరేణి ఔట్ సోర్సింగ్ సిబ్బందికి బోనస్ ఇచ్చిన తొలి ప్రభు త్వం తమదేనని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా కల్పించామన్నారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా గిగ్ వర్కర్స్‌కు నూతన విధానం తీసుకురాబోతున్నామన్నారు. గల్ఫ్ కార్మికులు అక్కడ చనిపోతే వారి మృతదేహాలను కూడా గత ప్రభుత్వం తీసుకురాలేని పరిస్థితి ఉండేదని ఆయన ఆరోపించారు.

కానీ, తాము అధికారంలోకి వచ్చాక వారి మృతదేహాలను తీసుకురావడమే కాకుండా వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు ఇచ్చి ఆదుకుంటున్నామన్నారు. తాము అ ధికారంలోకి రాకముందే సర్పంచుల పదవీ కాలం ముగిసిపోయింది. సర్పంచ్‌లకు ఈరోజు బకాయిలు ఉన్నాయంటే దానికి కెసిఆరే కారణమని ఆయన ఆరోపించారు.పదేళ్లు ఏమీ చేయని కమట నాటక సూత్రధారి కెసిఆర్ మళ్లీ బయటకు వచ్చారని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సిఎం చెప్పారు.

వరంగల్ సభలో కెసిఆర్ శాపనార్థాలు పెడుతున్నార ని, పిల్లి శాపనార్థాలకు ఉట్టి కూడా తెగిపడదన్న విషయాన్ని కెసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు. కెసిఆర్ చేసిన దోపిడీని ప్రజలు మర్చిపోలేదన్నారు. న న్ను నమ్మండి 20 ఏళ్లు మీకు అండగా ఉంటానని సిఎం రేవంత్ హామీనిచ్చాఉ. ఈ రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం జరిగిందని, కెసిఆర్ కుటుంబానికి ఎలా వేల కోట్లు వచ్చాయో చెప్పాలని ఆయన డి మాండ్ చేశారు. కెసిఆర్ రూ. 8.15 లక్షల కోట్లు అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారని, ఆయన చే సిన అప్పులకు వడ్డీలు చెల్లించేందుకు రూ. 1.58 లక్షల కోట్లు అప్పు చేయాల్సి వచ్చిందఅన్నారు.

**తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు**

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని సి ఎం రేవంత్‌రెడ్డి తెలిపారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రంలో కూడా ఇది జరగలేదని, ఇ ది తన చాలెంజ్ అని తమతో పోటీ పడాలని ఆయ న బిజెపి నాయకులకు సవాల్ విసిరారు. ఇంత చే సినా ఇది సరిపోదని రాష్ట్రంలో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి మరికొంత సమయం కావాలని ఆయన సూచించారు.

రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన దేశానికి ఆదర్శంగా మారిందన్నారు. తెలంగాణ కులగణన చేసినట్లుగా దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించిందంటే దీనికి కారణం కార్మికులందరూ తెలంగాణలో తెచ్చుకున్న ప్రజాప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే అని ఆయన తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉద్యోగం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. 34వేల ఎకరాల్లో అమరావతిని నిర్మించి అక్కడి వారిని కోటీశ్వరులని చేయాలనుకున్నామన్నారు. 29 వేల మంది రైతులు భూములిచ్చారని.. ఎక్కడా రైతుకి అన్యాయం జరగకుండా చూసిన పార్టీ టీడీపీ అని వెల్లడించారు. కొందరికి అభివృద్ధి జరగకూడదని పుల్లలు పెడుతుంటారని మండిపడ్డారు. భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని చెప్పుకొచ్చారు. వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతరం కేంద్రంగా అయిదు రీజనల్ హబ్‌లు పెడుతున్నామన్నారు. పరిశ్రమలను విద్యాసంస్థలను అను సంధానం చేయబోతున్నామన్నారు. యువత అందరికీ మంచి ఆలోచనలు ఉన్నాయన్నారు. ఉద్యోగం పొందడం కాదని, ఉద్యోగాలిచ్చే స్థాయిలో ఉండాలని సూచించారు. ఐటీ వల్ల ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన తెలుగు బిడ్డలు ఉన్నారని ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

**ఆ బాధ్యత ఆనందే...**

పరిశ్రమలకు లోన్లు, అనుమతులు వంటివి సింగిల్ విండో ద్వారా త్వరగా ఇస్తామన్నారు. ప్లగ్ అండ్ పే ఎంఎస్ఎంఈలో అన్ని సిద్ధంగా ఉంటాయన్నారు. యంత్రాలు తెచ్చుకుంటే చాలన్నారు. ఫ్లడెడ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలను సూచించారు. ఇక్కడ ఎంఎస్ఎంఈలో పరిశ్రమలు ఏర్పాటు చేయించే బాధ్యత ఆనం రామనారాయణరెడ్డిదే అని అన్నారు. రైతులను పారిశ్రామికవేత్తలని చేయాలని.. భూమి మీది అని.. మీరూ నానో పార్కులు తీసుకుని పరిశ్రమలు పెట్టాలని కోరారు. ఆడబిడ్డలు బాగా చదువుకున్నారని మీరు కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా కూడా నా రాజధాని అమరావతి అని చెప్పుకోవాలన్నారు. దగదర్తిలో త్వరలోనే ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు, రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు, పరిశ్రమలు వస్తుంటే ఇంకేమి కావాలన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయని ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు.

శ్రీశైలం నీటిని నెల్లూరుకు ఇచ్చిన తరువాతే తమిళనాడుకు వెళ్లాలని ఎన్టీఆర్ పట్టుబట్టారన్నారు. అందుకే సోమశిలకి నీరొస్తుందన్నారు. కండలేరు కూడా ఆయనే నిర్మించారని తెలిపారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతందన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు ఇస్తున్నామన్నారు. మొదట పించన్లు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దివ్యాంగులపై అత్యంత ప్రేమ చూపిన పార్టీ టీడీపీ, ఎన్డీఏ అని చెప్పుకొచ్చారు. ఒక ప్రాంతంలో వంద మంది ఉంటే, బాగా పేదరికంలో ఉన్నవారి బాధ్యతను ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఇరవై మంది అన్నీ చూసుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# పాలమూరు ప్రాజెక్టులన్నీ మార్చికల్లా పూర్తి

**కొల్లాపూర్ :** మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రా ధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని రా ష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువా రం పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రధాన భాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పంప్ హౌస్, ప్యాకేజి 2 ఓపెన్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ 1, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఎదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయాల భవన సముదాయాలను వారు పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఇంజనీర్లు, ఏజెన్సీల ప్రతినిధులు పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు. ప్రాజెక్టుల సందర్శన అనంతరం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని వేగవంతంగా చేయడానికి సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్టులను సందర్శించినట్లు చెప్పారు.

మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్షం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్టుల పనులు ముందుకు సాగలేదన్నారు.

ఈ నాలుగు ప్రాజెక్టులన్నింటిని సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా 100 శాతం పనులను పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు- తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్‌లో 50 టిఎంసిల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకుని, ఏం ఏం పనులు చేయాలో, అదే విధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటర్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

**నిపుణుల సూచనల మేరకు ఎస్ఎల్‌బిసిలో సహాయక చర్యలు**

ఎస్ఎల్‌బిసి ఘటన దురదృష్టకరమని ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా ఇద్దరి మృతదేహాలను వెలికితీయడం జరిగిందని మిగతా ఆరుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిపుణుల సూచనల మేరకు సొరంగంలో కూలిన మట్టిని తొలగించే పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు సొరంగంలోని మట్టి మొత్తాన్ని తొలగించడం జరిగిందని, అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంలో తవ్వకాలు జరపడానికి నిపుణుల సూచనలు పాటిస్తున్నామని మంత్రి అన్నారు. మృతులు అందరి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఎస్ఎల్‌బిసి పనులను పూర్తి చేసి సాగునీటిని అందించడమే లక్షంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు.

**ఇరిగేషన్ భవన సముదాయం పరిశీలన**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ భవన సముదాయాన్ని మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్మాణంలో ఉన్న భవనాలను చూపించారు.

18 ఎకరాల స్థలంలో పది ఎకరాలలో జరుగుతున్న నిర్మాణాలను మంత్రులు పరిశీలించారు. మంత్రుల వెంట ఎంపి మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## నెలకోసారి ఆగుడే.. సాంకేతిక సమస్యలతో తరచూ మొరాయిస్తున్న మెట్రో



పేరుకే ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం.. కానీ నిర్వహణ లోపంతో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు మెట్రో ప్రయాణికుల పాలిట శాపంగా మారుతున్నాయి. ఆఫీసులకు, ఇండ్లకు చేరుకునేందుకు, ట్రాఫిక్ సమస్యల నుంచి బయటపడాలని మెట్రోలో ప్రయాణిస్తే ఎప్పుడు ఆగిపోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంటున్నాయి. దేశంలోనే సమర్థవంతమైన మెట్రో వ్యవస్థగా గుర్తింపు తెచ్చుకున్న హైదరాబాద్ మెట్రోకు ఇప్పుడు తలంపులు తప్పడం లేదు. ఎల్ అండ్ టీ నిర్వహణ లోపమో, లేక అధికారుల పర్యవేక్షణ వైఫల్యమో తెలియదు కానీ ప్రయాణికులను మాత్రం భయాందోళనకు గురవుతున్నారు. గురువారం అమీర్‌పేట-మియాపూర్ మార్గంలో మొరాయించిన మెట్రోతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు మెట్రో రాకపోకలు నిలిచిపోగా, ఆ మార్గంలో మిగతా సర్వీస్‌లకు తీవ్ర అంతరాయం కలిగింది. ఎల్బీనగర్-మియాపూర్ మార్గంలో రద్దీ సమయంలో మెట్రోలో తలెత్తిన సాంకేతిక సమస్యతో భరత్‌నగర్ మెట్రో స్టేషన్ సమీపంలో బోగీల్లో ఉండి అరగంటకుపైగా ప్రయాణికులు ఎదురు చూశారు.

**పడకేసిన నిర్వహణ..** సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని చెబుతున్నా..మెట్రోకు నిత్యం ఎదురయ్యే టెక్నికల్ సమస్యలతో హెచ్ఎంఆర్ఎల్ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఏడాది కాలంగా నగరంలో అనేకసార్లు మెట్రో సేవల్లో అంతరాయం ఏర్పడింది. గతేడాది మార్చి 27న నాగోల్ నుంచి రాయదుర్గం వెళ్తున్న మెట్రో సర్వీసు జూబ్లీహిల్స్ చెక్ వద్ద నిలిచిపోగా, దాదాపు 15 నిమిషాల పాటు సేవలు ఆగిపోయాయి.

జూన్ నెలలో మెట్రో ఫ్రీక్వెన్సీ పెంచగా వచ్చిన టెక్నికల్ సమశ్యాలతో ఆగిపోతే ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ల నుంచి బయట పడ్డారు. నవంబర్ 11న తలెత్తిన టెక్నికల్ సమస్యలతో ఏకంగా అన్ని రూట్లలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. డిసెంబర్ నెల్లలోనూ లక్డీకాపూల్, మలక్‌పేట వద్ద టెక్నికల్ సమస్యల కారణంగా అగగా, గతేడాది డిసెంబర్‌లో తలెత్తిన సమస్యలతో ఏకంగా రెండున్నర గంటలపాటు మెట్రో సేవలు నిలిచాయి. ఏడాది ఏప్రిల్ 3న కూడా ఎల్బీ నగర్ మియాపూర్ మార్గంలో నాంపల్లి దగ్గర ఒక్కసారిగా మెట్రో ఆగిపోయింది.

# అవి కాంగ్రెస్ ఐటీ సెల్ వికృత చేష్టలు : హరీష్ రావు

పాలన చేతగాదు, సమాధానం చెప్పే దమ్ము లేదు, కానీ దుష్ప్రచారంలో నెంబర్ వన్ కాంగ్రెస్. తెలంగాణ కాంగ్రెస్ ఐటీ సెల్ ద్వారా చేస్తున్న ఇలాంటి వికృత చేష్టలు దివాలాకోరు, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోకపోతే, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తమని హెచ్చరిస్తున్నాం.' అని రాసుకొచ్చారు.

# ఇక్కడున్నది మోడీ సర్కార్.. వేటాడి తీరుతాం

**న్యూఢిల్లీ :** జమ్మూకశ్మీర్ లోని పహల్గంలో 26 మంది టూరిస్ట్ లను హతమార్చిన టెర్రరిస్ట్ లు ఎక్కడ దాగినా, వెదికి వేటాడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉగ్రవాద దాడి పై మొదటి సారి బహిరంగంగా ప్రసంగిస్తూ ఈ హెచ్చరిక చేశారు. టెర్రరిస్ట్ లకు ఇప్పటివరకూ తగిన శాస్తి జరగలేదని అన్నారు. పహల్గాం దాడిలో పాల్గొన్న టెర్రరిస్ట్ లనే కాదు, ఈ దాడికి కుట్రపన్నినివారినీ, మద్దతు ఇచ్చిన వారినీ ఒకొక్కరినీ కచ్చితంగా వెదికి వేటాడి తీరతాం ఎవరినీ వదిలిపెట్టం అని అమిత్ షా తీవ్ర ఆగ్రహంతో అన్నారు. 26 మందిని చంపడం ద్వారా మీరు గెలిచామని అనుకోకండి, ప్రతి ఒక్క రూ అంతకంటే తీవ్ర శిక్షకు గురికాక తప్పదు అని హోంమంత్రి అన్నారు. అసోం బోడో కమ్యునిటీ నాయకుడు ఉపేంద్రనాథ్ బ్రహ్మ విగ్రహ ఆవిష్కరణ సభలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీలో ఓ రహదారికి బ్రహ్మ పేరు పెట్టారు. ఇది నరేంద్రమోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టం. ఈ దేశంలో టెర్రరిజాన్నిపూర్తిగా నిర్మూలించాలన్నదే మా సంకల్పం.. దానిని సాధించి తీరతాం అని అమిత్ షా తీవ్ర స్వరంతో అన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు. హోం మంత్రి అమిత్ షా తోపాటు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఇతర అధికారులు ఏప్రిల్ 22న టెర్రరిస్ట్ దాడిలో మరణించిన వారి ఆత్మశాంతికోసం ఒక నిముషం పాటు మౌనం పాటించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రమోద్ బోరో కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరం - పవన్ కల్యాణ్

శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు.

ఏపీలో ఉపాధి హామీ శ్రామికులకు ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు జీవిత బీమా లభిస్తుందన్నారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే వచ్చే పరిహారాన్ని రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఈ మేరకు ఎస్ బి ఐ తో ఎపి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు.

శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టుగొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టున ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు. శ్రామికులు ప్రమాద భీమా కోసం బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. ప్రధాని మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికులు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

**ఆ పనులు త్వరలో పూర్తి చేస్తాం...**

'సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తాం. మనిషికి విల్ పవర్ ఉండాలి. దారిద్ర్యం పేరుతో ఎప్పుడూ పనులు ఆగకూడదు. పనిచేసే వాళ్లు ముందు ఉంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. నేను అయినా పని చేయడంలో ఎప్పుడూ ముందుంటా. పనిచేసే వారికి ముందు గౌరవం ఇవ్వాలి. మనకి కొన్ని జిల్లాల్లో చాలా దుర్భిక్షం ఉంది. రక్షిత నీరు ఇప్పుడు చాలా ప్రాధాన్యంగా మారింది. జలజీవన్ మిషన్ కింద రూ. 29 వేలకోట్లకు అనుమతి ఇచ్చారు. 2028 వరకు ఈ పనులు పూర్తి చేస్తాం. ఇంకా రూ.57 వేలకోట్లు మనకి అవసరం ఉంటుంది. కేంద్రం నిధులు లేకపోతే మన రాష్ట్రం నడపలేమా. నిన్న సమీక్షలో ఈ అంశాలపై ఉన్నత స్థాయిలో చర్చించాం. డిప్యూటీ సీఎం , ఇతర అధికారులు మానిటరింగ్ చేసేలా వార్ రూమ్ పెట్టాలని చెప్పాం. ఏపీలో పడే వర్షం వల్ల వచ్చే నీరు ఎలా సద్వినియోగం చేయాలనే దానిపై ఆలోచనలు చేయాలి. ఎన్నికల్లో గెలవడం కోసం వార్ రూమ్‌లు పెడుతున్నాం. కానీ మాకు ఓట్లకన్నా.. ప్రజల కష్టం తీర్చడమే ముఖ్యం. మంచి నీటి సమస్య తీర్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఫిల్టర్ బెడ్స్ చాలా దారుణంగా ఉన్నాయంటే%ొ% అది బాధ్యత రాహిత్యం 13,326 పంచాయతీల్లో వీటిపై దృష్టి పెట్టాలని చెప్పాం. ఆర్వో ప్లాంట్‌తో నీటి వ్యాపారం చేస్తున్నారు. అందులో ప్రమాణాలు ఎవరూ పాటించడం లేదు. దీనిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి%ొ% మంచి నీరు అందించేలా చూడాలి. వాటర్ వార్ రూమ్స్‌ను జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయాలి. నీటి పరిరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రచారం చేయాలి. నీటి విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.. నీటిని వృథా చేయకండి' అని పవన్ కల్యాణ్ సూచించారు.

# మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి కెటిఆర్

పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతి పథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచం పై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటవచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవ మున్సిపల్ కార్మికులు ఘనంగా నిర్వహించారు



**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మేము 1**చందానగర్ సర్కిల్ ఆఫీస్ ముందు ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా చందానగర్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మే డే ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ జేఏసీ చైర్మన్ తిప్పర్తి మహేష్ జెండాను ఎగరవేశారు ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రతిసారి మేడేను ఘనంగా నిర్వహించడం చాలా సంతోషించదగిన విషయమని మీ సమస్యలను పరిష్కరించుకోవాలంటే మీరు కలిసికట్టుగా ఐక్యంగా ఉండి మీకు రావలసిన సేఫ్టీ కిట్టు లాంటివి అడగడానికి అవకాశం ఉంటుందని పారిశుద్ధ కార్మికులకు ఆయన దిశ నిర్దేశం చేశారు మీ సమస్యలను పరిష్కరించడానికి ఏ సమయంలోనైనా మీకు నేను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కలిసి కార్మికుల హక్కులను కాపాడుకుందాం అని అన్నారు మేడే సందర్భంగా ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికులను సాల్వతో సత్కరించారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల కు శుభాకాంక్షలు తెలియజేశారుఅదేవిధంగా రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కొమ్ము పరమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చాలీచాలని జీతంతో సతమతమవుతున్నారని మహా నగరాన్ని పరిశుభ్రం చేస్తున్న కార్మికులకు బ్రతుకుల్లో వెలుగులు లేవని కార్మికులు గత కొంతకాలంగా చాలీచాలని జీతంతో బ్రతుకుతున్నారని వచ్చే జీతం సరిపోవడం లేదని రూమ్ కిరాయిలకు పిల్లల చదువులకు సరిపోవడం లేదని అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్రం ప్రకటించిన 26 వేల జీతాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులను అణిచివేయడానికి నాలుగు లేబర్ కోట్లను తీసుకువస్తుందని వాటిని తిప్పి కొట్టాలంటే కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన అన్నారు ప్రతి కార్మికుడు శ్రమ దోపిడికి గురి అవుతున్నారని వారికి అందవలసిన సేఫ్టీ కిట్లు కూడా అందడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు నాగేశప్ప గురు చరణ్ నాగరాజు మహేష్ అగమ్య కార్మికులు మల్లయ్య ఉప్పలయ్య వెంకన్న డేవిడ్ మహిళా కార్మికులు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు తదితరులు పాల్గొన్నారు

## ఎరుపెక్కిన భద్రాది కొత్తగూడెం జిల్లా




**కొత్తగూడెం. ఈరోజు తెలంగాణ. మే 1**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 139 వ మేడే వేడుకలను భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ అడ్డాలు పోస్ట్ ఆఫీస్ సెంటర్ బస్టాండ్ సెంటర్ రైల్వే స్టేషన్ సెంటర్, వివిధ హమాలి అడ్డాలు, మున్సిపల్ కార్మికులు, అప్పి ట్రాలీ యూనియన్,తాపీ,బిల్డింగ్ వర్కర్స్, రిక్షా కార్మిక అడ్డాల మీద వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా గారు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా మేడే దినోత్సవం వేడుకలు...



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 1** గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలలో( సిపిఐ)అనుబంధ కార్మిక ఏ ఐ టీ యూ సి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 139వ మే డే ను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల హక్కులకై అనేక పోరాటాలు చేసి రోజుకు ఎనిమిది గంటల పని చేయాలి అని కార్మికుల హక్కులు కోసం అనేక పోరాటాలు చేశామన్నారు.కార్మికుల త్యాగానికి ప్రతిగా మేడే అని అన్నారు. గన్నేరువరం లో కాల్వ ఎల్లయ్య,జిల వేణు, బుర్ర శ్రీనివాస్ జెండా ఎగురావేశారు. కొండాపూర్ లో కోర్వి మల్లయ్య సొల్లు అనిల్, జంగపల్లి లో కోతి సంపత్,, హన్మాజీపల్లి లో దాసరి శ్రీనివాస్ పిప్పల కనుకయ్య, ఖాసీంపేట్ లో కళ్ళేపెల్లి మల్లయ్య మునిగంటి లచ్చయ్య,, చాకలివానిపల్లి లో కూన అశోక్,, పరువేళ్ల లో మంకాల కొమురయ్య, చిన్నడి శేఖర్ రెడ్డి మైలారం లో సంపత్ తదితరులు జెండా ఎగురావేశారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం మండల నాయకులు కూన మల్లయ్య,బోయిని మల్లయ్య,ఘర్షకుర్తి శ్రీనివాస్ ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్లలో ఎరుపుమయంగా మారిన కాలనీలు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎర్రజెండాల రెపరెపలు..






**శేర్లింగంపల్లి ఈరోజు తెలంగాణ మే 1** శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలో ఇజ్జత్ నగర్, ఖానా మెట్, హైటెక్ సిటీ, తదితర డివిజన్లలో మేడే ఉత్సవాలను భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు జన సందోహంగా జరుపుకున్నారు, డివిజన్లలో ఎరుపు జెండాలతో అలంకరించి సిపిఐ జెండాలను ఎగురవేశారు, ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టుకొచ్చిందని అదే ఐక్యతతో కార్యకర్తలు కృషి దీక్ష పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో గర్జించారు, ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడే సమయంలో సంఘటనలను గుర్తుకు తెచ్చారు, భూ పోరాటాలతో భూములను సాధించి నిరుపేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందన్నారు, ఆనాటి నుండి నేటి వరకు మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటూనే ఉంటామన్నారు, గ్రామీణ ప్రాంతాలలో సైతం సిపిఐ పార్టీ ముందంజలో ఉందని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు ఉద్యమాలు చేయాలని కోరారు, నిరుపేదలకు ఇండ్లు దక్కే వరకు తమ పోరాటాలు ఆగవని ఇతర పార్టీలను హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చందు యాదవ్, ఏఐవైఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కున సుధాకర్, పాపి రెడ్డి కాలనీ కార్యదర్శి బట్టు భక్తరాజు, ఏఐటీయూసీ అధ్యక్షులు తుపాకుల రాములు, డిహెచ్పిఎస్ కార్యదర్శి కొండల్, రఘు ఎం వెంకటేష్. బి నారాయణ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ప్రెసిడెంట్ ధర్మతేజ నితీష్ నాయకులు పాల్గొన్నారు, అనంతరం పార్టీ విషయాలను చర్చించారు అబ్దుల్లాపూర్మెట్. ఈరోజు తెలంగాణ. ఏప్రిల్ 30 అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 లో ఇటీవల ప్రమాదానికి గురైన గుడిసెలను ఈరోజు ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని.. తమ సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వెళ్లారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు కాలిపోయాయని...అగ్ని ప్రమాద వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో %జూ×% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి.. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్.. సిపిఐ పార్టీ నాయకులు := పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, వట్టి నవనీత, కాటి అరుణ, సుజాత, వినోద్ నాయక్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం.

**- సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ సుప్రీం తీర్పును అమలు చేయాలి**

**మేడే సందర్బంగా యం సి పి ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్**

**అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఎ ఐ సి టి యు రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్**



**మియాపూర్. ఈరోజు తెలంగాణ. మే 1** మేడే సందర్భంగామియాపూర్ ప్రాంతంలో ఎం ఎ నగర్, స్టాలిన్ నగర్, నడిగడ్డ తాండ, ఓంకార్ నగర్, పిఎన్ నగర్ టిఎన్ నగర్ మియాపూర్ విలేజ్, కాలనీలో పార్టీ జెండా లను యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన పార్టీ జెండా లను ఆవిష్కరించడం జరిగింది.తరువాత మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం యం సి పి ఐ (యు), గ్రేటర్ కార్యదర్శి వైదమ్ శెట్టి రమేష్,అఖిల భారత కార్మికుల సంఘాల కేంద్రం( ఎ ఐ సి టి యు)రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ నేడు కూడా ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు,ఉద్యోగ వర్గాలు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను, చట్టాలను కాలరాసేందుకు అవసరమైన విధానాలను పాటిస్తూ కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత పని గంటల సమయాలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. అనేక పెట్టుబడిదారీ దేశాలలోని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పేద మధ్యతరగతి వర్గాలు నిరసన ప్రదర్శనలు చెబుతున్నారు. కాబట్టి మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగం భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. - దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించ డానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.లి కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్లో పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

మేడే కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి,ఎ ఐ టి యు గ్రేటర్ నాయకులు కర్ర దానయ్య, జి శివాని, పార్టీ డివిజన్ నాయకులు, డి మధుసూదన్, ఎండి సుల్తానా బేగం, జి లలిత, డి నరసింహ, రజియా బేగం, రాములు, కే రాజు, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, ఇసాక్, శ్రీనివాస్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీపై ఉద్యమించాలి

**కార్మిక వర్గం బీజేపీకి గుణపాఠం చెప్పాలి**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**హనుమకొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా మేడే**




**హనుమకొండ. ఈరోజు తెలంగాణ. మే 1** మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు. దేశ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు మోడీ కట్టబెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను రోడ్డున పడవేస్తున్నారని అన్నారు. కార్మికులు ఉద్యమించకుండా కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను కాలరాశారని అన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాపాడుకునేందుకు, కార్పొరేట్ శక్తుల శ్రమ దోపిడీని అరికట్టేందుకు కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బాషబోయిన సంతోష్, కొట్టేపాక రవి, కందే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


CPI
























AITUC



ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

శుక్రవారం 02 మే 2025

## ఎడిటోరియల్

# తీవ్రత లేని తీర్మానం

పహల్గాం ఉగ్రఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగేలా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం పాఠం ఉంటుందని భారత్ ఆశించింది. కానీ తీర్మానం ఎవరికీ ఏమాత్రం నొప్పి కలగని రీతిలో మొక్కుబడి తంతుగా ముగిసింది. " అంతర్జాతీయ శాంతిభద్రతలకు తీవ్రమైన ప్రమాదం కలిగించే బహు రూపాల్లో, వ్యక్తీకరణల్లో ఉగ్రవాదం నెలకొంది. ఉగ్రవాద మూకలను, వారిని పెంచి పోషిస్తున్న బాధ్యులను చట్టం ముందుకు తీసుకురావలసిన అవసరం ఉంది" అని తీర్మానం ప్రకటించింది. ఈ ప్రకటనలతో ఎలాంటి ఫలితం ఉండదన్న సంగతి అందరికీ తెలిసిందే. పహల్గాం దాడికి తామే బాధ్యులమని ది రెసిస్టెన్స్ ఫోర్స్ (టిఆర్ఎఫ్) మొదట్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ టిఆర్ఎఫ్ పేరు తీర్మానంలో ఎక్కడా ప్రస్తావించలేదు. అలాగే టిఆర్ఎఫ్ వంటి ఉగ్రవాద పిల్ల సంస్థలకు మూలవేరుగా పేర్కొనే లష్కర్ ఇ తొయిబాను ఉగ్రవాద సంస్థగా భద్రతా మండలి ఎప్పుడో గుర్తించింది.పహల్గాం దాడి వెనుక లష్కర్ ఇ తొయిబా ప్రేరణ ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ లష్కర్ ఇ తొయిబా పేరు కానీ, దీంతో సంబంధం ఉన్న గ్రూపుల విషయం కానీ తీర్మానంలో ఎక్కడా పేర్కొనక పోవడం విశేషం. ముస్లిమేతరులను టార్గెట్ చేసుకున్న ఉగ్రవాదుల గురించి కానీ, మతపరమైన ఉద్రిక్తతలను ప్రేరేపించే లక్షం పెట్టుకున్న విద్రోహ చర్య గురించి కానీ, తీర్మానంలో రేఖామాత్రమైనా ప్రస్తావించలేదు. ఉగ్రవాద నిర్మూలన ప్రయత్నంలో గతంలో మాదిరిగా భారత ప్రభుత్వంతో అన్ని దేశాలూ సహకరించాలన్న సూచన కూడా తీర్మానంలో చోటు చేసుకోలేదు. ఇదివరకటి తీర్మానాలతో పోలిస్తే ఇప్పటి తీర్మానం భాష ముసాయిదా పూర్తిగా నీరు కారిపోయినట్టు స్పష్టమవుతోంది. రాజీ పూర్వకంగా అందరికీ ఆమోదయోగ్యమైన భాషను ఉపయోగించినట్టు తెలుస్తోంది. దీని వెనుక పాకిస్థాన్, చైనా దేశాల ప్రభావం ఉన్నట్టు చెప్పవచ్చు.భద్రతా మండలికి శాశ్వతేతర సభ్య దేశంగా ఈ ఏడాదే పాకిస్థాన్ ఎన్నికైంది. పాకిస్థాన్‌కు సర్వకాల మిత్రదేశం చైనా. పాకిస్థాన్‌ను ఇరకాటంలో పెట్టే సంక్లిష్టమైన తీర్మానాలను తీసుకురాకుండా చూడడంలో చైనా హస్తం ఉంది. గతంలో కూడా అనేకసార్లు పాకిస్థాన్ పక్షాన చైనా నిలిచిన ఉదంతాలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిపై తమపై వచ్చిన ఆరోపణలపై ప్రపంచ దేశాల దృష్టిని మళ్లించేందుకు పాకిస్థాన్ ఎంతో ప్రయత్నిస్తోంది. దానికి చైనా, అమెరికా సాయం కోరుతోంది. ఈ సందర్భంలో పహల్గాం దాడిపై నిష్పాక్షిక దర్యాప్తును వేగవంతం చేయాలని పాకిస్థాన్ డిమాండ్ చేస్తోంది. దానికి చైనా వంత పాడుతోంది. అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలైనా సరే పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏ తీర్మానం తీసుకువచ్చినా ఆమోదం లోకి తీసుకురావద్దని ప్రస్తుత భద్రతా మండలి అధ్యక్షుడు , ఫ్రాన్స్ దౌత్యవేత్తకు పరోక్షంగా చైనా సంకేతాలందిస్తోంది.

ఫలితంగా భద్రతా మండలి తీర్మానం పసలేక మెత్తగా వెలువడింది. తీర్మానంలో టిఆర్ఎఫ్ పేరు లేకుండా చేయడంలో అమెరికాతో కలిసి చైనా లాబీ చేయడంలో కృతకృత్యురాలైంది. ఎలాంటి సాక్షాధారాలు లేవని టీఆర్ఎఫ్‌ను తప్పించింది. దీంతో టీఆర్ఎఫ్ తన ఇదివరకటి ప్రకటనను ఉపసంహరించుకుంది. టీఆర్ఎఫ్ పేరును తొలగించి భద్రతా మండలి తుది తీర్మానం ఖరారు చేసిన తరువాత పాకిస్థాన్ విధానపరమైన వైఖరికి అనుకూలంగా తనకు తాను మలచుకుంది. పాకిస్థాన్ సార్వభౌమత్వాన్ని , భద్రతను చైనా సమర్థిస్తుందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఝూ ప్రకటించడం ఈ సందర్భంగా గమనార్హం. పాకిస్థాన్‌లో వివిధ ప్రాజెక్టుల్లో కొన్ని వేల మంది చైనా జాతీయులు పనిచేస్తున్నారు. మిత్రదేశమైన పాకిస్థాన్‌ను ఉగ్రవాద విషయంలో తూర్పారపట్టితే పాక్‌తో వైరం కొని తెచ్చుకోవలసి వస్తుందని, పాక్ లోని చైనా జాతీయులకు రక్షణ లేకుండా పోతుందని చైనా ముందుచూపుతో వ్యవహరిస్తోంది. భద్రతా మండలి వ్యవహారం భారత్‌కు అసంతృప్తి కలిగిస్తోంది.ఉగ్రవాదాన్ని ఖండిస్తూ అత్యంత కఠినమైన పదజాలంతో తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలన్న ఆలోచనలో భారత్ ఉంది. పాకిస్థాన్ స్థావరంగా ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్న జైష్ ఇ మొహమ్మద్ చీఫ్ మసూద్ అజహర్ నిర్వాకాన్ని పుల్వామా దాడి తరువాత భారత్ ప్రపంచానికి చాటి చెప్పింది. పహల్గాం దాడికి బాధ్యులైన టిఆర్ఎఫ్ వంటి ఉగ్రసంస్థలను ఐక్యరాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలకు నిరూపించాలన్న పట్టుదలతో భారత్ ఉంది. 2008 లోముంబై, 2019 లో పఠాన్‌కోట్, 2019లో పుల్వామా ఉగ్రదాడులు జరిగిన నేపథ్యంలో అలాంటి ఉగ్రదాడులకు వీలు కల్పించకుండా ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తామని పాకిస్థాన్ గతంలో అనేక సార్లు భారత్‌కు ద్వైపాక్షిక చర్చలో హామీలు ఇచ్చింది. కానీ ఏవీ నెరవేర్చలేకపోయింది. భారత్‌తో దౌత్యపరమైన సంబంధాలు కూడా సరిగ్గా సాగించడం లేదు.

పాకిస్థాన్ ఆర్థిక మూలాలపై వేటు వేయాలన్నది భారత్ ప్రధాన లక్షం. ఉగ్రసంస్థలకు పాకిస్థాన్ నిధులు అందిస్తోందన్న కారణం చూపించి ఫైనాన్షియల్ టాస్క్ ఫోర్స్ ముందు పాక్‌ను నిలబెట్టాలని భారత్ సిద్ధమవుతోంది. 2012 నుంచి 2015,2018 నుంచి 2022 సమయాల్లో పాకిస్థాన్‌ను గ్రే లిస్టులో ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్సు ఉంచిన సంగతి తెలిసిందే.

ఈ పరిస్థితుల్లో ప్రపంచ వేదిక సాక్షిగా ఉగ్రవాద నిర్మూలనకు బహుముఖ ప్రయత్నాలు చేయాలని భారత్ యోచిస్తోంది. ముంబై ఉగ్రదాడుల్లో కీలక పాత్ర వహించిన ఉగ్రవాది తహవూర్ రాణాను అమెరికా నుంచి బహిష్కరింప చేసి ఏ విధంగా భారత్ తన చట్టం ముందుకు తీసుకు రాగలిగిందో అదే విధంగా పహల్గాం ఉగ్రదాడి ముష్కరులను న్యాయస్థానం ముందు నిలబెట్టగలిగితేనే పహల్గాం దాడిలో అమరులైన వారికి ఆత్మశాంతి లభిస్తుంది.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ వేస్తున్న మోడీ ప్రభుత్వం

### సింహాచలం జరిగిన ఘటనపై విచారణ జరిపించాలి

### కగార్ పేరుతో గిరిజన జీవితాలను నాశనం చేయొద్దు

### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ




**రాజమహేంద్రవరం మే 1** నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం వేస్తున్నారని కులాలు మతాలు పేరుతో దేశాన్ని విభజించి పాలిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ విమర్శించారు గురువారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు రెండు రోజుల క్రితం సింహాచలంలో జరిగిన ఘటన దురదృష్టకరమని అయితే దీనిపై విచారణ జరిపించాలని ఆయన అన్నారు మోడీ అమరావతి వస్తున్న సందర్భంగా పవన్ కళ్యాణ్ మీసాలు తిప్పి రాజధాని పునర్నిర్మాణం అయ్యేలా మాట్లాడాలని ఆయన కోరారు 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రధానమంత్రి ఈ రాష్ట్రానికి ఎటువంటి నిధులు ఇవ్వలేదని అమరావతి ప్రారంభానికి వచ్చినప్పుడు చెంబుడు నీళ్లు గుప్పెడు మట్టి తీసుకుని వచ్చారని రాష్ట్ర ప్రజలకు అవమానం చేసే విధంగా ప్రవర్తించారని అందుకే చంద్రబాబు ఓడిపోయారని ఆయన అన్నారు జగన్ వచ్చిన తర్వాత అమరావతిని పూర్తిగా నాశనం చేశాడని ఆయన విమర్శించారు మోడీకి ఎన్నికల మీద ఉన్న ప్రేమ దేశభద్రతపై లేదని ఆయన వాపోయారు కాశ్మీర్ పహల్గాం ఘటన జరిగిన తర్వాత అఖిలపక్షం వేసి ఆయన రాకుండా బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లడం తీవ్రమైన తప్పిదమని అన్నారు కాగార్ పేరుతో మావోయిస్టు ఏరివేత దారుణమని ఆ పేరుతో అమాయకమైన గిరిజనులను చంపుతున్నారని అక్కడ ఉన్న సహజ వనరులను మైనింగ్ లాట్రైట్ గనులను అదానికి అప్పజెప్పడానికే ఈ కగార్ డ్రామా ఆడుతున్నారని ఆయన విమర్శించారు ఈ పాత్రికేయల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, జిల్లా సహాయ కార్యదర్శి కూ%శీ%ద్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, ఏఐటియుసి రాష్ట్ర కోశాధికారి బి వి వి కొండలరావు తదితరులు పాల్గొన్నారు


# జన గణన,కులగనన పూర్తి చేస్తామన్న ప్రధానమంత్రి..



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 01**భారత ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్రమోదీ ఏప్రిల్ 30వ తారీకు నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన ప్రక్రియను కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని ప్రకటించడం జరిగింది. ఇట్టి ప్రకటనతో భారతదేశ పౌరుల్లో నూతన ఉత్సాహం నిండుకుంది. జనగణనతోపాటు కులగణన చేస్తామని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి ఈరోజు ఖానాపూర్ లోని విశ్రాంతి భవనంలో బిజెపి నాయకులు తిప్పర్తి నికేష్ మండల అధ్యక్షుడు కృతజ్ఞత తెలియజేస్తూ భారత ప్రజలంతా జనగణన కులగణన ప్రక్రియను స్వీకరిస్తూ ప్రతి ఒక్కరూ దీని గురించి చర్చించుకోవాలని భారతదేశ చట్టంలో ఇదొక అత్యంత చారిత్రాత్మక విజయం అని చెప్పుకోవచ్చు ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కులగణన పేరుమీద రాజకీయాలు చేస్తూ వచ్చిందే తప్ప ఏనాడు కూడా కులగణన చేయలేదు ఈరోజు నరేంద్రమోడీ గారు కులగణన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే మన భారతదేశంలో జనాభా లెక్కలు జనగణన 2011లో జరిగింది. తర్వాత మళ్లీ 2021 లో జరగాల్సి ఉండగా అప్పటి పరిస్థితుల్లో కరోనా సంభవించి దేశమంతా అతలాకుతలమవుతున్న రోజులు అందు కారణంగా దీనిని ముందుకు తీసుకు వెళ్ళలేదు కావున నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని జనగణనతో పాటు కులగణను కూడా చేస్తామని ప్రకటించడం జరిగింది.

కావున దీనికి బిజెపి పార్టీ తరపున మేమందరం సంతోషం వ్యక్తం చేస్తూ అభివృద్ధి అంటేనే నరేంద్రమోడీ ఎన్ డి ఏ ప్రభుత్వం అభివృద్ధి అంటేనే భారత ప్రభుత్వం దీనికి ప్రజలందరూ కులసంఘాల ప్రజలందరూ మద్దతుగా నిలిచి భారత ప్రభుత్వానికి ప్రభుత్వ చట్టాలకు అండగా ఉండాలని తెలియజేయడం జరిగింది.

# ఫోన్‌కు దూరమైతే ప్రశాంతతకు చేరువ



ఇటీవల భారత్‌లో విడుదలైన సివిల్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తుల ఇంటర్వ్యూలను వార్తా పత్రికలలో చూసినపుడు చాలా మంది కూడా నా ఈ అత్యుత్తమ ర్యాంక్ రావడానికి ప్రధాన కారణం మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సాధించగలిగాను అనే వాక్యాలు నిజంగానే మొబైల్ ఫోన్ వాడితే అంత నష్టం జరుగుతుందా.. యువతను ఆలోచనలో పడేసినట్లు అయ్యింది. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవనశైలిలో తప్పనిసరిగా మారిపోయింది. సమాచారాన్ని సులభంగా పొందడానికి, ప్రపంచంతో అనుసంధానం కోసం, మన వృత్తిపరమైన పనులు నిర్వహించడానికి కూడా ఇది అవసరమైన సాధనమైంది. కానీ, అదే మొ బైల్ ఫోన్ మన మానసిక స్థిరత్వాన్ని, ఏకాగ్రతను, భావోద్వేగ నియంత్రణను మెల్లగా దెబ్బతీస్తోంది. నేటి ఆధునిక ప్రపంచంలో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా విజయం సాధించడంలో ఒక ముఖ్యమైన అంశం.మొబైల్ ఫోన్‌ను నియంత్రించడం ద్వారా మనం మన స్వీయ నియంత్రణను మెరుగుపరుచుకోవచ్చు. ఇది కేవలం చదువులకే కాదు, జీవితం మొత్తానికి కూడా మంచి మార్గనిర్దేశం అవుతుంది. ఏ రోజు కూడా మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సివిల్స్ లో మంచి ర్యాంక్ అనే వాక్యం, మానసిక స్థిరత్వం మరియు దీర్ఘకాలిక లక్ష్య సాధనానికి ఎంతటి ప్రాధాన్యం ఉన్నదీ స్పష్టం చేస్తుంది.సివిల్స్ పరీక్షలు వంటి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటే ఏకాగ్రత, పట్టుదల, నిర్ణయం తీసుకోవడంలో మెళకువలు చాలా అవసరం. విజయం సాధించడానికి సహనం మరియు నిబద్ధత చాలా ముఖ్యం. అలాంటి సందర్భంలో వరంగల్ కి చెందిన సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకుండా సివిల్స్ లో మంచి ర్యాంక్ సాధించారు. సివిల్ సర్వీసుల పరీక్షకు సిద్ధం అవ్వడానికి సమయం కేటాయించడం చాలా ముఖ్యం.

ఫోన్ వాడకపోవడం వల్ల సమయం ఆదా అవుతుంది, ఆ సమయాన్ని చదవడానికి మరియు అభ్యసించడానికి ఉపయోగించవచ్చు. సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకపోవడం వల్ల తనలో ఉన్న మానసిక స్థితిని ఎంతగానో బలోపేతం చేసిందని చెప్పవచ్చు. మానసిక శాస్త్ర పరంగా, మొబైల్ ఫోన్ వాడకం ఎక్కువైతే డిజిటల్ డిపెండెన్సీ పెరిగి, ఏకాగ్రత లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇంటర్నెట్ నోటిఫికేషన్లు, సోషల్ మీడియా అప్డేట్లు మనలో ఓ నిరంతర అస్థిరతను, మనసులో వ్యాకులత ను పుట్టిస్తాయి. ఫలితంగా, దీర్ఘకాలికంగా చదువుపై సమగ్ర దృష్టి పెట్టడం కష్టమవుతుంది.కాగ్నిటివ్ సైకాలజీలో చెప్పినట్టు, మన మెదడు ఒక సమయంలో పరిమిత సమాచారం మాత్రమే ప్రాసెస్ చేయగలదు.మొబైల్ ఫోన్ వాడకం వల్ల మెసేజ్ లు, సోషల్ మీడియా ద్వారా మన లో ఉన్న ఏకాగ్రతను తగ్గిస్తుంది. ఇది వర్కింగ్ మెమొరీ లో గందరగోళాన్ని కలిగిస్తుంది, ఎక్కువ కాలం నేర్చుకోవాలనే ఆసక్తిని తగ్గిస్తుంది. మొబైల్ వాడకంతో చదివేటప్పుడు మధ్య మధ్యలో పదే పదే అటెన్షన్ కోల్పోవడం జరుగుతుంది. దీనినే మనం అటెన్షన్ రెసిడ్యూ అని పిలుస్తారు. ఒక పని నుండి మరొక పనికి మారినపుడు, మన మెదడు పూర్తిగా కొత్త పనిలో మునిగిపోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ వరుస మధ్యలో మొబైల్ చూసి తిరిగి చదువుకు వస్తే, కాన్సెంట్రేషన్ పెరుగడానికి ఎక్కువ సమయం పడుతుంది.

ఎక్కువగా మొబైల్ వాడడం వల్ల మానసిక ఆందోళన, నిద్ర సరిగా రాకపోవడం, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని, ఎక్కువ స్క్రీన్ టైం వాడే యువతలో మానసిక అసంతృప్తి స్థాయి ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి.టైమ్ మేనేజ్మెంట్ లో అసమర్థత, ముఖ్యంగా నిర్దిష్ట లక్ష్యాలపై పనిచేసే సమయంలో మొబైల్ వాడకం వల్ల అనుకున్న సమయానికి లక్ష్యాన్ని చేరుకోకపోవడం జరుగుతుంది. చదువుకునే సమయానికి పూర్తిగా మొబైల్ దూరంగా ఉంచుకోవడం ద్వారా, అభ్యర్థి మనస్సు పూర్తిగా ఒకే పనిపై దృష్టిని పెట్టె సామర్థ్యాన్ని పొందుతాడు. ఇది నెమ్మదిగా ఫ్లో స్టేట్ లోకి ప్రవేశించేందుకు దోహదం చేస్తుంది. ఫ్లో స్టేట్ అనేది అత్యధిక శక్తి ఉత్పాదకతను, సృజనాత్మకతను మెదడుకు అందిస్తుంది.మొబైల్ వాడకాన్ని నియంత్రించడం (సెల్ఫ్ కంట్రోల్) వల్ల అ భ్యర్థి తన తాత్కాలిక సంతోషాన్ని నియంత్రించి, దీర్ఘ కాలిక లక్ష్యాలపై దృష్టిపెట్టే శక్తిని పెంపొందించుకుంటారు.ఇది శాశ్వత సంతోషాన్ని అందిస్తుంది అనే భావనకు సంబంధించినది మెరుగుపరచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది.మొబైల్ డిస్ట్రాక్షన్ల నుం చి దూరంగా ఉండడం, రోజువారీ పాఠ్యాంశాలను పూర్తి చేయడం ద్వారా అభ్యర్థిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నేను నా లక్ష్యాన్ని చేరుకోగలను అనే భావన పెరుగుతుంది. ఫోన్ వాడకం లేకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండ టం వల్ల ఒత్తిడి మరియు ఆందోళన తగ్గి ప్రత్యేకించి పరీక్షల సమయం లో పరీక్ష ఆందోళన తగ్గించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. మానసిక ఆరోగ్య పరంగా, తక్కువ మొబైల్ వాడకం మానసిక ప్రశాంతతను, భావోద్వేగ నియంత్రణను పెంచుతుంది. ఇది పరీక్ష స మయాల్లో ఒత్తిడిని తగ్గించి, ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడానికి దో హదం చేస్తుంది.

# మెల్లగా మళ్లీ పాగా వేస్తోందే..

టాలీవుడ్లో ఒకప్పుడు బిజీయెస్ట్ హీరోయిన్లలో రాశి ఖన్నా ఒకరు. కథానాయికగా తొలి చిత్రం 'ఊహలు గుసగుసలాడే' చిత్రంలో క్యూట్ లుక్స్‌తో కట్టిపడేసిన ఈ ఢిల్లీ భామ.. ఆ తర్వాత బెంగాల్ టైగర్, తొలి ప్రేమ, ప్రతి రోజు పండగే.. ఇలా మిడ్ రేంజ్ సినిమాలతో మంచి ఊపు మీదే కనిపించింది. ఇదే ఊపులో తన కెరీర్ ఇంకో లెవెల్‌కు వెళ్తుందనుకుంటే.. వరుస ఫ్లాపులు ఆమెను వెనక్కి లాగేశాయి. వరల్డ్ ఫేమస్ లవర్, పక్కా కమర్షియల్, థ్యాంక్యూ.. ఇలా వరుసగా డిజాస్టర్లు పడడంతో రాశి కెరీర్ గాడి తప్పింది.థ్యాంక్యూ తర్వాత ఏడాది పాటు తెలుగులో రాశికి ఛాన్సులే లేవు. ఆ టైంలోనే ఆమె బాలీవుడ్, కోలీవుడ్ మీద దృష్టిపెట్టింది. నెమ్మదిగా తెలుగు చిత్రాలకు దూరం కావడంతో ఇక ఇక్కడ ఆమె కెరీర్ ముగిసినట్లే అనుకున్నారంతా. కానీ కొంచెం గ్యాప్ తర్వాత రాశి మళ్లీ తెలుగులో బిజీ అవుతోంది.ఆల్రెడీ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' చిత్రంలో ఓ కథానాయికగా నటిస్తోంది రాశి ఖన్నా. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. టిల్లు స్క్వేర్ తర్వాత సిద్ధు నుంచి రాబోతున్న సినిమా కావడంతో దీనికి మంచి హైప్ ఉంటుందనడంలో సందేహం లేదు. ఇలాంటి సినిమాతో రీఎంట్రీ అంటే రాశికి ప్లస్సే. ఈ సినిమా చేస్తూనే ఇప్పుడు ఇంకో క్రేజీ ప్రాజెక్టులో అవకాశం దక్కించుకుంది రాశి. నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్లో 'భీష్మ' తర్వాత రాబోతున్న 'రాబిన్ హుడ్'లో తాజాగా ఛాన్స్ అందుకుందట రాశి. ఈ చిత్రానికి ముందు రష్మిక మందన్నాను కథానాయికగా అనుకున్నారు. కానీ తర్వాత తన స్థానంలోకి శ్రీ లీల వచ్చింది. ఈ చిత్రంలో ఇంకో ప్రత్యేకమైన పాత్రలో రాశి నటిస్తోందన్నది తాజా సమాచారం. ఈ రెండు చిత్రాలు వర్కవుట్ అయితే రాశి మళ్లీ టాలీవుడ్లో బిజీ అవ్వడానికి ఛాన్సుంది.





# స్టార్ హీరోకి కుమార్తెగా శ్రుతిహాసన్!

సూపర్ స్టార్ రజనీకాంత్ 171వ చిత్రం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇదీ లోకేష్ మార్క్ చిత్రమని తెలుస్తోంది. ఇందులో సూపర్ స్టార్ గోల్డ్ స్మగ్లర్ గా కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రజనీ న్యూ లుక్ తోనే అంచనాలు స్కైని టచ్ చేస్తున్నాయి. లోకేష్ మార్క్ హీరోని హైలైట్ చేస్తూనే రజనీ ఇమేజ్ ని అంతకంతకు రెట్టింపు చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఇందులో రజనీకి హీరోయిన్ పాత్ర ఉంటుందా? ఉండదా? అన్నది సస్పెన్స్ . లోకేష్ సినిమాలంటే కంటెంట్ ఒక్కటే కింగ్ కాబట్టి హీరోయిన్ ఉన్నా? లేకపోయినా? పర్వాలేదు అన్న ధీమా అందరిలో ఉంది. బిగ్గెస్ట్ డిజాస్టర్ అయితే సూపర్ స్టార్ కుమార్తె రోల్ ఒకటి సినిమాలో కీలకంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఆ పాత్రం కోసం స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ ని ఎంపిక చేసినట్లు ప్రచారం సాగుతోంది. సినిమాలో ఈ పాత్రకి అత్యంత ప్రాధాన్యం ఉందని..అందుకే ఆ పాత్రకు లోకేష్ శ్రుతిహాసన్ తీసుకుంటున్నట్లు గట్టిగానే వినిపిస్తుంది. అదే నిజమైతే శ్రుతిహాసన్ నటనలో కొత్త కోణంగా భావించొచ్చు. ఇప్పటికే హీరోయిన్ గా ఓవెలుగు వెలిగింది. అటుపై ఐటం భామగానూ నటించింది. అలాంటి ఆఫర్లకు కొదవుండదు. అయితే ఆ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉండాలి. అప్పుడే శ్రుతి హాసన్ కన్విన్స్ అవ్వడానికి ఛాన్స్ ఉంటుంది. ఇటీవలే లోకేష్ తో కలిసి శ్రుతి హాసన్ ఓ మ్యూజిక్ వీడియోలో నటించిన సంగతి తెలిసిందే. అందులో ఇద్దరి మధ్య కెమిస్ట్రీ వావ్ అనిపించింది. లోకేష్ తో ఇలాంటి వీడియో చేస్తుందన్న సంగతి రిలీజ్ అయ్యే వరకూ ఎవరికీ తెలియదు. చిన్న వార్త కూడా లీక్ అవ్వకుండా జాగ్రత్తపడ్డారు. ఆ రకంగా అభిమానులకు ఇద్దరు మంచి సర్ ప్రైజ్ అందించారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి ర్యాపో కనిపిస్తుంది. తాజాగా లోకేష్ యూనివర్స్ లోకి శ్రుతిహాసన్ ని సిస్టర్ రోల్ తో ఎంట్రీ ఇప్పించాడు.



# అయ్యో శ్రీలీల.. మళ్లీనా?



టాలీవుడ్ ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది యంగ్ బ్యూటీ శ్రీలీల. పెళ్లి సందడి మూవీతో కుర్రాళ్ల మనసులు దోచుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత రవితేజతో చేసిన ధమాకా మూవీ సూపర్ హిట్ కావడంతో వరుస ఆఫర్లు అందుకుంది. టాలీవుడ్ లో సెన్సేషన్ గా మారిపోయింది. కానీ కొద్దిరోజులుగా శ్రీలీలకు లక్ సరిగ్గా కలిసి రావడం లేదనే చెప్పాలి. గత ఏడాది నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు శ్రీలీల రాగా.. అందులో మూడు చిత్రాలు డిజాస్టర్లుగా మిగిలాయి. భగవంత్ కేసరి మాత్రమే హిట్ అయింది. 2024లో సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం మూవీతో థియేటర్లలోకి వచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ సినిమా.. మిక్స్ డ్ టాక్ అందుకుంది. దీంతో సినిమాలకు కొద్ది రోజులు బ్రేక్ ఇచ్చి స్టడీస్ పై ఫోకస్ పెట్టాలని ఫిక్స్ అయిందట శ్రీలీల. శ్రీలీల రిజెక్ట్ చేసిందని వార్తలు వచ్చాయి. కొన్ని నెలలుగా కొత్తగా ఒక్క సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు ఈ బ్యూటీ. ప్రస్తుతం ఆమె చేతిలో పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే ఉంది. విజయ్ దేవరకొండ మూవీ నుంచి ఆమెనే తప్పుకుంది.

అయితే యంగ్ హీరో నితిన్.. రాబిన్ హుడ్ మూవీలో శ్రీలీలనే హీరోయిన్ గా నటిస్తుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఎక్స్ ట్రా ఆర్డినరీ సినిమా టైమ్ లో కూడా నితిన్.. శ్రీలీలతో మరో మూవీ చేస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు రాబిన్ హుడ్ నుంచి ఆమెను తప్పించినట్లు టాక్ వినిపిస్తోంది. శ్రీలీలను రాశీ ఖన్నాతో రీప్లేస్ చేసినట్లు తెలుస్తోంది. ముందు ఈ ప్రాజెక్ట్ లో హీరోయిన్ గా రష్మిక మందన్న అనుకున్నారు. ఆమె తప్పుకోవడంతో శ్రీలీలను సెలెక్ట్ చేశారట. ఇప్పుడు ఈమెను తప్పించి రాశిని ఎంచుకున్నట్లు సమాచారం. కానీ కొందరు ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీలీల నటించనుందని, రాశి కీలక పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. దీనిపై మేకర్స్ అధికారిక ప్రకటన ఇస్తేనే అసలు విషయం తెలుస్తుంది. ఇప్పటికే రాశీ ఖన్నా, నితిన్ శ్రీనివాస కళ్యాణం మూవీలో నటించగా.. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మరి రాబిన్ హుడ్ సినిమా విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాలంటే వేచి చూడాలి.

# హీరోయిన్లకు అయినా కన్ను కుట్టేలా

హీరోయిన్లకు అయినా కన్ను కుట్టే రూపం.. ఆ లుక్కు చూసారా? స్టార్ హీరో అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి ఒక టాప్ మోడల్ కి, అందమైన కథానాయికకు ఎంతమాత్రం తగ్గరని అభిమానులు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇలా డిజైనర్ లుక్ లో కనిపించడం స్నేహారెడ్డికి కొత్తేమీ కాదు. కానీ సెలబ్రిటీ వైవ్స్ లో మోడలింగ్ లో సత్తా చాటే ట్యాలెంట్ తనకు ఉందని మరోసారి నిరూపిస్తూ ఈ కొత్త లుక్ లో కనిపించారు. గరిమగార్గ్ ఈ లుక్ కి స్టైలింగ్ చేసారు... రిమ్ జిమ్ దాడు ఔట్ ఫిట్‌కి రూపకర్త... అని స్నేహారెడ్డి సోషల్ మీడియాల్లో వెల్లడించారు. ప్రస్తుతం ఈ కొత్త లుక్ అంతర్జాలంలో వైరల్‌గా మారింది. స్నేహా



ఈ డిజైనర్ లుక్‌లో చాలా అందంగా ఉన్నారంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. లెదర్ తో డిజైన్ చేసిన బాటమ్.. డిజైనర్ టాప్ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయంటూ ప్రశంసిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో మీరా రాజ్ పుత్ తర్వాత టాలీవుడ్‌లో అంతటి అందగత్తెగా స్నేహా వెలిగిపోతున్నారు..! అంటూ ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. బన్ని సరసన కథానాయికగా నటించేస్తుందేమో! అని కొందరు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. స్టార్ హీరో అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియాలో పాపులారిటీ సంపాదించుకున్నారు. పుష్ప ఘనవిజయం సాధించాక పుష్ప 2తో సంచలనాలకు తెరతీయబోతున్నాడు. ఈ చిత్రాన్ని సుకుమార్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే టీజర్ విడుదల చేయగా వైరల్ గా దూసుకెళ్లింది. తదుపరి ట్రైలర్ తో మరింత దూకుడు ప్రదర్శించాలని సుక్కూ ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

# క్లీ వేజ్ కంచె దాటింది బాబో

కంచె సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ అందాల ఆరబోత విషయంలో టాప్ స్టార్ అనడంలో సందేహం లేదు. కెరీర్ ఆరంభించి దశాబ్ద కాలం అవుతున్నా కూడా ఇప్పటి వరకు ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకోలేదు కానీ కేవలం తన అందాల ఫొటో షూట్స్ కారణంగా కెరీర్ లో కంటిన్యూ అవుతుంది.హీరోయిన్ గా ప్రగ్యా జైస్వాల్ యొక్క తాజా ఫొటోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో ప్రగ్యా జైస్వాల్ యొక్క అందాల ఆరబోతకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. బాలకృష్ణ తో అఖండ సినిమాలో నటించి సక్సెస్ దక్కించుకున్నా కూడా ఆఫర్లు రావడం లేదు కానీ ఇలాంటి హాట్ ఫొటోలతో ఈ అమ్మడు మరిన్ని ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉంది.ప్రగ్యా జైస్వాల్ యొక్క అందాల ఆరబోత గతంలో చాలా సార్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయినా కూడా ఈసారి కొత్తగా అన్నట్లుగా అభిమానులు తెగ చూస్తూ షేర్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రగ్యా అందానికి ఫిదా అవ్వకుండా ఉండలేమంటున్నారు.

అందాల విందు విషయంలో ప్రగ్యా జైస్వాల్ ముందు వరుసలో ఉంటుంది. ఆమె అందం ఎంతటి వారినైనా మంత్రముగ్దులను చేయాల్సిందే. అందంతో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం. ఇంతటి ముద్దుగుమ్మను ఫిల్మ్ మేకర్స్ ఎందుకు పట్టించుకోవడం లేదో అంటూ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.